

http://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి తెలుగు

సంచలన తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 180 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు శనివారం, అక్టోబరు 31, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram




సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బహిరంగ

అభిశంసన వాయిదా

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'బహిరంగ అభిశంసన' కార్యక్రమం రేపటికి వాయిదా పడింది. నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధికారిక నివాసంలో మధ్యాహ్నం 3.30 గంటలకు మాక్ పార్లమెంటు నిర్వహించాలని కాంగ్రెస్ భావించింది. అయితే, నేడు రాజధానిలో ఆగకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఈ విషయాన్ని

..2వ పేజీలో



తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రేపు, ఎల్లుండి...

కేంద్ర బృందం పర్యటన



కేసీఆర్ పాల్పడిన అరాచకానికి

ప్రకృతి శిక్షిస్తుంది..!!

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం
తెలంగాణలో బీఆర్ఎస్‌ను అధికారంలోకి రానిచ్చేది లేదు..
రాష్ట్ర ఆవిర్భావంతో తెలంగాణను దోచేశారని ధ్వజమెత్తారు
కేసీఆర్ రెండోసారి ఓడిపోవడానికి ప్రకృతి తన పని తాను చేయడమే..
కేసీఆర్ కుటుంబ సభ్యులంతా ఒకటేనని, పైకే విడిపోయినట్లుగా
కనిపిస్తారు : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఢిల్లీ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను అధికారంలోకి రానిచ్చేది లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావంతో తెలంగాణను దోచేశారని ధ్వజమెత్తారు.(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కేసీఆర్ ఎంతోమంది పిల్లలను చంపారని మండిపడ్డారు. **కేసీఆర్ కుటుంబ సభ్యులంతా ఒకటే..** ఆ పాపం కేసీఆర్‌ను వెంటాడుతోందని.. ఆయన పాల్పడిన అరాచకానికి ప్రకృతి శిక్షిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ రెండోసారి ఓడిపోవడానికి ప్రకృతి తన పని తాను చేయడమేనని పేర్కొన్నారు. కాళేశ్వరం విషయంలో మెదడు లేకుండా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మేడిగడ్డ, సుందిళ్ల అన్నారం బ్యారేజీల

..2వ పేజీలో

తుఫాన్ నష్టంపై... సమగ్ర అంచనా..!!

ప్రతి బాధితుడికి న్యాయం: సీఎం చంద్రబాబు

- ఎన్నికల కంటే బాధితుల సంక్షేమమే తమకు చాలా ముఖ్యం
- తుఫాన్ మొదలైన దగ్గర నుంచి తాను ఎప్పటికప్పుడు పరిశీలించా..
- రాబోయే రబీ పంటకు సాగునీరు ఇబ్బంది ఉండదు..
- తుఫాన్ వర్షాలతో అన్ని రిజర్వాయర్లు నిండాయి..
- ఆస్తినష్టం, ప్రాణనష్టం నివారణకు తాము చర్యలు తీసుకుంటున్నాం
- తుఫాన్ నష్ట నివారణకు ప్రజల్లో అవగాహన తీసుకువచ్చాం
- అధికార యంత్రాగాన్ని అన్నింటికి సిద్ధం చేశాం...
- టెక్నాలజీ, క్షేత్రస్థాయి అంశాలను కలిపి సమీక్ష చేశాం..
- తుఫాన్ రోజున 12,500 చెట్లు, 4500 విద్యుత్ స్తంభాలు పడిపోయాయి
- తెలంగాణ నుంచి కూడా విద్యుత్ సిబ్బందిని పంపాలని తాము కోరాం...
- ఎల్లుండి ఉదయానికి ఇళ్లకు కరెంటు ఇస్తాం..
- కమ్యూనికేషన్ వ్యవస్థను రేపు ఉదయంలోగా పూర్తిగా పునరుద్ధరిస్తాం
- ఉద్యానవన, వరి పంటలు దెబ్బతిన్నాయి..
- వశిష్ట గోదావరి నది ప్రక్షాళనకు అధ్యయనం చేస్తాం..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2 లో



పశ్చిమగోదావరి : ఆర్నబ్ తుఫాన్ బాధితులకు ఆదుకోవడమే తమ మొదటి ప్రాధాన్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తుఫాన్ బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎన్నికల కంటే బాధితుల సంక్షేమమే తమకు చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. ఈరోజు (శుక్రవారం) పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు మండలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. క్షేత్రస్థాయిలో తుఫాన్



ప్రభావాన్ని పరిశీలించారు. మొగల్తూరు మండలం మేట్రేవు గ్రామంలో తుఫాన్ బాధితులకు నిత్యావసర వ



స్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. తుఫాన్ మొదలైన దగ్గర నుంచి తాను ఎప్పటికప్పుడు పరిశీలించానని తెలిపారు. రాబోయే రబీ పంటకు సాగునీరు ఇబ్బంది ఉండదని వ్యాఖ్యానించారు. తుఫాన్ వర్షాలతో అన్ని రిజర్వాయర్లు నిండాయని పేర్కొన్నారు.

ప్రాణ నష్టం తగ్గింది.. ఆస్తినష్టం, ప్రాణనష్టం నివారణకు తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. తుఫాన్ నష్ట నివారణకు ప్రజల్లో అవగాహన తీసుకువచ్చామని అన్నారు. అధికార యంత్రాగాన్ని అన్నింటికి సిద్ధం చేశామని తెలిపారు. టెక్నాలజీ, క్షేత్రస్థాయి అంశాలను కలిపి సమీక్ష చేశామని.. దీంతో చాలావరకు ప్రాణనష్టం తగ్గిందని వెల్లడించారు. దురదృష్టవశాత్తు ఒకరిద్దరు మృతిచెందారని అన్నారు. తుఫాన్ రోజున 12,500

ఐడీబీఐ ప్రైవేటీకరణపై రాహుల్ విమర్శలకు ఆర్థికమంత్రి నిర్మలా...

స్ట్రాంగ్ కౌంటర్..!!

కాంగ్రెస్ హయాంలోనే ప్రభుత్వరంగ బ్యాంకులు నిర్వీర్యమయ్యాయి..

- కాంగ్రెస్ నేతల అండతోనే కింగ్‌ఫిషర్, వీడియోకాన్, ఏబీజీ షిప్‌యార్డ్‌లకు వేల కోట్ల రుణాలు మంజూరు
- నాడు పలుకుబడి ఉన్నవారికి 'ఫోన్‌బుక్'.. సామాన్యులకు 'రూల్‌బుక్' ఉండేవని ఆర్థికమంత్రి ఎద్దేవా..
- కాంగ్రెస్ నేతల ఒత్తిడితో ఇచ్చిన రుణాల వల్లే ఐడీబీఐ బ్యాంక్ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది...
- రూ.25 వేల కోట్ల మూలధనంతో ఎన్డీయే ప్రభుత్వమే ఐడీబీఐని గాడిలో పెట్టింది..
- రెండో విడత బిడ్డింగ్‌లో ఐడీబీఐ విలువ రూ.3,917 కోట్లు పెరిగింది
- రాఫెల్ వ్యవహారంలాగే ఐడీబీఐ విషయంలోనూ రాహుల్ ఆరోపణలు తేలిపోతాయని ఎద్దేవా

2 లో



ఐడీబీఐ బ్యాంక్ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణపై కేంద్రం, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఉద్యోగులతో పాటు, దేశం నష్టపోతుందన్న రాహుల్ విమర్శలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రభుత్వరంగ బ్యాంకులు నిర్వీర్యమయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల అండతోనే కింగ్‌ఫిషర్, వీడియోకాన్, ఏబీజీ షిప్‌యార్డ్‌లకు వేల కోట్ల రుణాలు మంజూరయ్యాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. నాడు పలుకుబడి ఉన్నవారికి 'ఫోన్‌బుక్'.. సామాన్యులకు

ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణపై రాహుల్ గాంధీ విమర్శలకు నిర్మలా సీతారామన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంకులను సొంత జాగీరులా వాడుకుందంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రభుత్వ బ్యాంకులు నిర్వీర్యమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'రూల్‌బుక్' ఉండేవని ఆర్థికమంత్రి ఎద్దేవా చేశారు. 1957 ముంద్రా స్కామ్ నుంచి యూపీఏ హయాం వరకు బ్యాంకుల్లో రాజకీయ జోక్యాన్ని ఆమె ప్రస్తావించారు. సంజయ్ గాంధీ సన్నిహితులకు రుణాలు ఇవ్వనందుకే 1976లో నాటి ఎస్‌బీఐ చైర్మన్ ఆర్.కె. తల్వార్‌ను తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల ఒత్తిడితో ఇచ్చిన రుణాల వల్లే ఐడీబీఐ బ్యాంక్ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిందని.. రూ.25 వేల కోట్ల మూలధనంతో ఎన్డీయే ప్రభుత్వమే ఐడీబీఐని గాడిలో పెట్టిందని పేర్కొన్నారు. ఐడీబీఐ వాటా విక్రయంలో పూర్తి పారదర్శకత పాటించామని.. రెండో విడత బిడ్డింగ్‌లో ఐడీబీఐ విలువ రూ.3,917 కోట్లు పెరిగిందని నిర్మాలా సీతారామన్ వెల్లడించారు. రాఫెల్ వ్యవహారంలాగే ఐడీబీఐ విషయంలోనూ రాహుల్ ఆరోపణలు తేలిపోతాయని ఎద్దేవా చేశారు. రూ.52,878 కోట్లకు ఐడీబీఐలో 60.72% వాటాను

మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు

అన్వేషించాలి

మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా..

వేట పడవలకు బీమా సౌకర్యం కల్పించే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి

మత్స్యకారుల సమస్యలపై స్వయంగా తాను అధ్యయనం చేస్తాం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

..2వ పేజీలో



అమరావతి : తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలను అన్వేషించాలని అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈరోజు (శుక్రవారం) కాకినాడ జిల్లాపై ఆర్నబ్ తుఫాన్ ప్రభావం, సహాయక చర్యలపై జిల్లా యంత్రాంగంతో, తీర ప్రాంత గ్రామాల ప్రజలతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు డిప్యూటీ సీఎం కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. **మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా..** వేట పడవలకు బీమా సౌకర్యం కల్పించే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం

తుఫాన్ నష్టంపై సమగ్ర అంచనా..!!

(మొదటిపేజీ తరువాయి) చెట్లు, 4500 విద్యుత్ స్థంభాలు పడిపోయాయని చెప్పారు. తెలంగాణ నుంచి కూడా విద్యుత్ సిబ్బందిని పంపాలని తాము కోరామని తెలిపారు. ఎల్లుండి ఉద యానికి ఇళ్లకు కరెంటు ఇస్తామని అన్నారు. ఆ తర్వా త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధరిస్తామని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను రేపు ఉదయం లోగా పూర్తిగా పునరుద్ధరిస్తామని తెలిపారు. రేపు, ఎ ల్లుండో కేంద్ర బృందం ఏపీకి వస్తుందని పేర్కొన్నారు.

ఉద్యానవన, వరి పంటలు దెబ్బతిన్నాయి.. రెండు ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఉద్యానవన, వరి పంటలు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. బీమా కట్టిన రైతులకు బీమా వస్తుందని తెలిపారు. దానికి అదనంగా హెక్టారుకు రూ. 25 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. బీమా కట్టని రైతులకు ఇబ్బంది వస్తోందని.. వారు కూడా భవిష్యత్తులో బీ మా కట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, దెబ్బతిన్న ఇళ్లకు రూ. 10 వేలు, కిరాణా దుకాణాలకు



రూ. 25 వేల నష్టం ఇస్తామని స్పష్టం చేశారు. చేనేత కార్మి కులకు రూ. 25 వేల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

వశిష్ట గోదావరి నది ప్రక్షాళనకు అధ్యయనం చేస్తాం.. 65 రకాల పంటలకు ఏ మేరకు నష్టపరిహారం ఇవ్వాలో నిర్ణయించామని సీఎం అన్నారు. సహాయక చర్యలు పూర్తయిన తర్వాత నష్టం అంచనాలు వేస్తామని వివరించారు. ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసేంతవరకు సహాయక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజల్లో ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించాలని చెప్పుకొచ్చారు. ఎన్ని పనులు ఉన్నా తుఫాన్ బాధితులను ఆదుకోవడానికి ప్రాధాన్యం ఇస్తామని మాటిచ్చారు. అక్వారంగానికి జరిగిన నష్టంపైనా సమీక్షిస్తామని చెప్పారు. ప్రజల్లో బాధ్యత రావాలని.. అవగాహన పెంచుకోవాలని సూచించారు. డ్రైనేజ్ వ్యవస్థను రూ. 3 వేల కోట్లతో ప్రక్షాళన చేస్తామని అన్నారు. దెబ్బతిన్న సోలార్ ప్లాంట్లకు సహాయం చేస్తామని... వశిష్ట గోదావరి నది ప్రక్షాళనకు అధ్యయనం చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

ఐడీబీఐ ప్రైవేటీకరణపై రాహుల్ విమర్శలకు ఆర్థికమంత్రి నిర్మలా స్ట్రాంగ్ కౌంటర్

(మొదటిపేజీ తరువాయి) ఫెయిర్‌ఫాక్స్ సంస్థకు విక్రయించేందుకు ఇటీవల కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని.. ఈ ఒప్పందంలో భాగంగా కేంద్రం 30.48 శాతం, ఎల్ఐసీ 30.24 శాతం వాటాను విక్రయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

మత్స్యకారుల సమస్యలకు... శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి

(మొదటిపేజీ తరువాయి) చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని స్పష్టం చేశారు. ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మత్స్యకారుల సమస్యలపై స్వయంగా తాను అధ్యయనం చేస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బహిరంగ అభిశంసన వాయిదా

(మొదటిపేజీ తరువాయి) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్రువీకరించారు. 'బహిరంగ అభిశంసన కార్యక్రమాన్ని రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించేందుకు నిర్ణయించాము' అని చెప్పారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, మాక్ పార్లమెంటుకు మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ సారథ్యం వహించనున్నారు. మాక్ పార్లమెంటులో అభిశంసన తీర్మానాన్ని ఖర్గే ప్రవేశపెడితే ఎంపీ రాహుల్ గాంధీ ముగింపు ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి తుది రూపు ఇచ్చేందుకు నిన్న ఇండి కూటమి నేతలు సమావేశమయ్యారు. ఓట్ చోరీకి నిరసనగా బహిరంగ అభిశంసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్‌తో పాటు సీనియర్ నేతలు మీరా కుమార్, టీఎంసీ నేత డెరెక్ ఓ బ్రయన్, సమాజ్‌వాదీ పార్టీ నేత హరేంద్ర మలిక్, జేఎంఎం నేత మహువా, సీపీఐ నేత జాన్ బ్రిట్టాస్ తదితరులు పాల్గొన్నారు. రేపు జరగనున్న 'బహిరంగ అభిశంసన'లో ఇండి కూటమి పార్టీల నుంచి ఒక్కో నేత చొప్పున ప్రసంగించనున్నారు. మరోవైపు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నవంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ప్రతిపక్ష పార్టీలు భారీ నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నాయి.

ఏపీలో పురపోరుకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఎన్నికల సంఘం

అమరావతి: నవంబరు 1న జరిగే పురపోరుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి అన్ని



జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 100 పట్టణ స్థానిక సంస్థలకు గాను 8 పూర్తి స్థాయిలో ఏకగ్రీవం కావడంతో మిగిలిన 92 స్థానాల్లో పోలింగ్‌కు సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నారని మల్లికార్జున వెల్లడించారు. నవంబరు 1న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. తుపాను, వర్షాల ఇబ్బందుల దృష్ట్యా ప్రభావిత ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఇచ్చే నివేదికలను బట్టి, అవసరమైతే నవంబరు 2న పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. నవంబరు 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల కోసం పటిష్ఠ ఏర్పాట్లు చేశామన్నారు.

కేసీఆర్ పాల్పడిన అరాచకానికి ప్రకృతి శిక్షిస్తుంది..!!

(మొదటిపేజీ తరువాయి) మరమ్మతులను ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా ఒకటేనని, పైకే విడిపోయినట్లుగా కనిపిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఏపీలో పింఛన్ పంపిణీపై ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం..!!

ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి బిగ్ అలర్ట్. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పింఛన్ల పంపిణీపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీని కొనసాగించేందుకు అనుమతి ఇచ్చింది. అయితే, ఇప్పటికే ఉన్న లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది.

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పింఛన్ల పంపిణీపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెరదించింది. సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీని యథావిధిగా



కొనసాగించేందుకు అనుమతులు మంజూరు చేసింది. అయితే, కొత్తగా ఎవరినీ పింఛన్ల లబ్ధిదారుల జాబితాలో చేర్చకూడదని స్పష్టం చేసింది. అలాగే, ఇప్పటికే ఉన్న పింఛన్ల పంపిణీ విధానంలో ఎలాంటి మార్పులు చేయకూడదని తేల్చిచెప్పింది. పింఛన్ల పంపిణీకి అవసరమైన నిధులను అధికారిక సిబ్బంది మాత్రమే విత్‌డ్రా చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. వారి ద్వారానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సహించేది లేదని హెచ్చరించింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (గ్రాజువా) ముఖ్య కార్యనిర్వహణాధికారి సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటికే పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు పంపిణీ కొనసాగించేందుకు మార్గం సుగమమైంది.

ఎల్ నినో వెళ్లిపోయాక.. వర్షాలే వర్షాలు?

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతున్న పేరు ఎల్ నినో. ఎల్ నినోతో రుతుపవనాలు బలహీనపడి భారత్ లాంటి దేశాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రాబోయే



రోజుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. ఎల్ నినో ప్రభావం ఇంకా ముగిసిపోలేదని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. రాబోయే నెలల్లో ఎల్ నినో ప్రభావం గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఎల్ నినో ప్రభావం కొనసాగుతుంది. ఆ తరువాత మాత్రం కరువు తీరిపోయేలా వర్షాలు పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు..

ఎల్ నినో తరువాత లా నినా.. కుండపోత వర్షాలు?... పసిఫిక్ మహాసముద్రం అధిక ఉష్ణోగ్రతగల ఉపరితల జలాలు ఓవైపునకు చేరుకోవడాన్ని ఎల్ నినో అంటారు. ఇందుకు వ్యతిరేక దిశలో జలాలు కదిలితే దాన్ని లా నినా అంటారని నిపుణులు చెబుతారు. భూమధ్య రేఖ వెంబడి సముద్రంపై వీచే గాలులే జలాల కదలికలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎల్ నినో కారణంగా బలహీనపడే రుతుపవనాలు లా నినా కారణంగా బలపడతాయి. ఫలితంగా భారత్‌లో వానాకాలంలో సాధారణ స్థాయికి మించి వర్షపాతం నమోదవుతుంది. ఎల్ నినో, లా నినా రెండూ ఎన్సో సర్యులేషన్‌లో అనే విస్తృత వాతావరణ ప్రక్రియలో భాగమని నిపుణులు చెబుతున్నారు. 3-7 ఏళ్ల వ్యవధిలో ఇవి ఒకటితరువాత మరొకటిగా వస్తుంటాయి. అయితే, ప్రతిసారీ ఇలాగే జరుగుతుందని చెప్పలేమని కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు. ఉదాహరణకు 2025 చివర్లో ఎల్ నినో బలహీనంగా మొదలై మరుసటి ఏడాది ప్రారంభంలోనే కనుమరుగైంది. ఆ తరవాత శక్తివంతమైన ఎల్ నినో ఏర్పడింది. ఇది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈసారి బలమైన ఎల్ నినో ఏర్పడంతో వచ్చే ఏడాది లా నినా ఏర్పడే ఛాన్సుందని నిపుణులు భావిస్తున్నారు. అదే జరిగితే భారత్ వంటి దేశాలకు కరువు నుంచి విముక్తి లభించినట్టేనన్న అంచనాలు ఉన్నాయి. అయితే, ఇలాగే జరుగుతుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితుల్లో ఉన్న శాస్త్రవేత్తలు పసిఫిక్ మహాసముద్రంలోని మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రేపు, ఎల్లుండి కేంద్ర బృందం పర్యటన

అమరావతి: రాష్ట్రంలోని తుపాను ప్రభావిత జిల్లాల్లో శని, ఆదివారం కేంద్ర బృందం పర్యటించనుంది. కోనసీమ, కాకినాడ, తూ.గో, ప.గో జిల్లాల్లో తుపాను నష్టాలను పరిశీలించనుంది. ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనావేయనుంది. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్‌దాస్ నేతృత్వంలో పర్యటించనున్నారు. తుపాను ప్రభావంతో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై శనివారం ఆర్టీజీఎస్ కేంద్రంలో కేంద్ర బృందానికి అధికారులు వివరణ ఇవ్వనున్నారు.



అనంతరం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం రెండుగా విడిపోయి పర్యటించనుంది. మొదటి బృందంతో కలిసి ఆర్టీజీఎస్ సీఈవో, ఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్, రెండో బృందంతో సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధరబాబు పర్యటించనున్నారు. సోమవారం సాయంత్రం సీఎం చంద్రబాబుతో కేంద్రబృందం భేటీ అయ్యే అవకాశం ఉంది. శనివారం ఒక బృందం కోనసీమ జిల్లా, మరో బృందం తూగో జిల్లాలో పర్యటిస్తుంది. ఆదివారం ఒక బృందం కాకినాడ, మరో బృందం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనుంది.

సంపాదకీయం

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం..

రోడ్డుపై దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన విద్యార్థి

రోడ్డుపై పది రూపాయలు కనిపిస్తేనే టక్కున తీసి జేబులో పెట్టుకునే వ్యక్తులు ఉన్న ఈ రోజుల్లో, ఇక్కడో విద్యార్థి మాత్రం రోడ్డుపై దొరికిన నగలను తీసుకెళ్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. విద్యార్థి నిజాయితీని మెచ్చుకున్న పోలీసులు అతనికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ ఘటన తమిళనాడు రాష్ట్రంలోని పుదుక్కోట్టై జిల్లాలో జరిగింది.

ఎవరికైనా రోడ్డుపై బంగారం దొరికితే ఏం చేస్తారు.. అటూ ఇటూ చూసి గప్‌చుప్‌గా దాన్ని జేబులో వేసుకొని అక్కడి నుంచి వెళ్లిపోతారు. కానీ ఇక్కడో విద్యార్థి మాత్రం



అస్సలు అలా ఆలోచించలేదు.. మనది కాని సొత్తు మనకెందుకు అనుకొని రోడ్డుపై దొరికిన రెండు సవర్ల బంగారాన్ని తీసుకెళ్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. ఆ విద్యార్థి నిజాయితీని మెచ్చుకున్న పోలీసులు అతనికి శాలువా కప్పి సన్మానం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. పుదుక్కోట్టై జిల్లాలోని పొన్నమరవతి సమీపంలో ఉన్న వలియపట్టి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తమిళరసన్, పాఠశాల నుండి ఇంటికి తిరిగి వస్తుండగా, రోడ్డుపై పడి ఉన్న రెండు సవర్ల విలువైన బంగారు ఆభరణాన్ని చూశాడు. వెంటనే వాటిని తీసుకొని తిరిగి మళ్లీ స్కూల్‌కు వెళ్లాడు. బంగారం దొరికిన విషయాన్ని వాళ్ల స్కూల్ ప్రిన్సిపాల్‌కు చెప్పాడు. దీంతో విద్యార్థి నిజాయితీని మెచ్చుకున్న ఉపాధ్యాయులు, ఆ నగలను అసలు యజమానులకు అప్పగించడానికి అతడిని పొన్నమరవతి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ తమిళరసన్, తనకు దొరికిన రెండు సవర్ల బంగారు ఆభరణాలను పోలీసులకు భద్రంగా అప్పగించాడు. దీంతో దురాశకు పోకుండా విద్యార్థి చూపిన నిజాయితీకి మెచ్చుకున్న పోలీసులు అతన్ని ప్రశంసించి, శాలువా కప్పి సన్మానించారు. ఇందుకు సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ చూసిన చాలా మంది నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. అయినా ఆ విద్యార్థి దురాశకు పోకుండా నిజాయితీగా వాటిని తిరిగి ఇవ్వడం చాలా గ్రేట్ అంటూ అతనిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

ట్రిపుల్ మర్డర్ కలకలం..

22 సెకన్లలో 5 రౌండ్లు కాల్పులు..

ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో ఈనెల 26న ట్రిపుల్ మర్డర్ జరిగిన సంగతి తెలిసిందే. సాదత్‌గంజ్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం వివాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన ఓ భయానక వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. వీడియోలో నిందితుడు 22 సెకన్ల వ్యవధిలో ఐదు సార్లు కాల్పులు జరిపాడు. అంతేకాక దాడి చేసే మధ్యలో తుపాకీని రీలోడ్ కూడా చేసుకున్నాడు. పోలీసు



లు తెలిపిన వివరాల ప్రకారం... లఖ్‌నవూలోని సాదత్‌గంజ్ ప్రాంతంలో అక్టోబర్ 26న కారు పార్కింగ్ విషయంలో రెండు కుటుంబాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే మాటామాటా పెరగడంతో ఆగ్రహానికి గురైన 30 ఏళ్ల శుక్లా అనే వ్యక్తి తన వద్ద ఉన్న తుపాకీతో విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో శివాజీ తివారీ (62), శివేంద్ర తివారీ (55), సుయాశ్ తివారీ (30) అనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వారిని వెంటనే కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ (కేజీఎంయూ) ట్రోమా సెంటర్‌కు తరలించారు. అయితే అప్పటికే వారు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ దారుణ ఘటనకు సంబంధించి ఇవాళ(గురువారం) ఓ వీడియో బయటకు వచ్చింది. అందరూ చూస్తుండగా నిందితుడు శుక్లా కేవలం 22 సెకన్ల వ్యవధిలో ఐదు రౌండ్లు కాల్పులు జరిపినట్లు వీడియోలో కనిపించింది. రెండు రౌండ్లు కాల్చి.. అనంతరం గన్‌ను రీలోడ్ చేసి మరో మూడు బులెట్లు కాల్చినట్లు ఆ క్లిప్‌లో ఉంది. 'నన్ను ఇటుకతో కొట్టారు. అందుకే కాల్చాను' అని నిందితుడు అనడం ఆ వీడియోలో రికార్డైంది. ఈ దారుణ ఘటనపై మృతుడు శివేంద్ర తివారీ భార్య రుచి తివారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ప్రధాన నిందితుడు శుక్లా మర్చంట్ నేవీలో నావిగేషన్ ఆఫీసర్‌గా పనిచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఘటన జరిగిన వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడి వద్ద నుంచి తుపాకీతో పాటు నాలుగు బులెట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఎన్డీఏ కూటమిలోనే గ్రామాల్లో అభివృద్ధి: హోం మంత్రి అనిత

అనకాపల్లి జిల్లా : ఎన్డీఏ కూటమిలోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఆయా గ్రామాల్లో రోడ్లు వేశామని.. అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత సుడిగాలి పర్యటన చేశారు. యస్ రాయవరం, పాయకరావుపేట మండలాల్లో పలు గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ



సందర్భంగా అనిత మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌లను చూసి.. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. అద్దరోడ్డు నుంచి నర్సీపట్నం రోడ్డును పూర్తి చేశామని తెలిపారు. నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, టాయ్ పార్క్ లాంటి పరిశ్రమలు వచ్చాయని వివరించారు. టాయ్ పార్క్‌తో 25 వేల మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలు పాయకరావుపేట నియోజకవర్గానికి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని హోం మంత్రి అనిత కోరారు.

మున్సిపల్ ఎన్నికలకు
సిబ్బంది కేటాయింపు పూర్తి

అనంతపురం, అక్టోబరు 30, అమరావతి వెలుగు : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారుల మూడో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు శుక్రవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాలులో ఈ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని అనంతపురం నగరపాలక సంస్థతో పాటు ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. రిజర్వు సిబ్బందితో కలిపి మొత్తం 4,960 మంది పోలింగ్ సిబ్బందిని విధులకు కేటాయిస్తూ మూడో దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. అదేవిధంగా అనంతపురం నగరపాలక సంస్థతో పాటు ఐదు మున్సిపాలిటీల పరిధిలో గుర్తించిన 111 సున్నిత, అతి సున్నిత ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు రిజర్వు సిబ్బందితో కలిపి 133 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది కేటాయింపు ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు.

ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడితే
భవిష్యత్తు అంధకారమే

అనంతపురం, అక్టోబరు 30, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గొడవలు, ఘర్షణలు, అల్లర్లకు పాల్పడుతూ ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై



కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పి. జగదీష్ హెచ్చరించారు. ఎన్నికల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి రౌడీషీట్లు తెరుస్తామని, పరిస్థితుల తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. రాజకీయ విభేదాలను వ్యక్తిగత కక్షలుగా మార్చుకుని ప్రత్యర్థులపై దాడులకు దిగడం, బెదిరింపులకు పాల్పడటం, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే అల్లరి మూకలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచుతుందని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా నేరచరిత్ర వెంటాడుతుందని, ఎన్నికల సందర్భంగా నమోదయ్యే కేసులు, రౌడీషీట్లు, ఇతర చట్టపరమైన చర్యలు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఎస్పీ హెచ్చరించారు. యువత రాజకీయ ప్రలోభాలకు లోనై గొడవలు, దాడుల్లో పాల్గొని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలని ఎస్పీ కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మూడు గ్రామాల్లో పరిటాల సునీత
విస్తృత ప్రచారం

రాప్తాడు, అక్టోబరు30, అమరావతి వెలుగు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు మండలంలోని



మరూరు, బండమీదపల్లి, యర్రగుంట ఎంపీటీసీ పరిధిలో విస్తృతంగా పర్యటించి కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన ఆమెకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానించగా, ప్రచారానికి ప్రజల నుంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా మరూరులోని శ్రీ చిన్న కదిరయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాప్తాడు మండలంలో సుమారు రూ.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. బండమీదపల్లిలో రూ.1.50 కోట్లతో బీసీ వసతి గృహ భవనం, రూ.3 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మరూరులో రూ.1.20 కోట్లతో చాపట్ల తారు రోడ్డు పనులు, గాండ్లపర్తిలో రూ.20 లక్షలతో విలేజ్ క్లినిక్ నిర్మించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో డ్వాక్రా మహిళలకు రూ.516 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.433 కోట్లు, తల్లికి వందనం పథకం కింద రూ.110 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం నష్టపోయిందని విమర్శిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాప్తాడు మండల జడ్పీటీసీ అభ్యర్థి గుండ్లమడుగు జయలక్ష్మి, మరూరు ఎంపీటీసీ అభ్యర్థి కే. రాజేశ్వరి, బండమీదపల్లి ఎంపీటీసీ అభ్యర్థి డి. శ్రీనివాసులు, యర్రగుంట ఎంపీటీసీ అభ్యర్థి అనంతనేని ప్రతాప్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం ప్రశాంతంగా ఉండాలంటే వైసీపీని గెలిపించండి

అనంతపురం, అక్టోబరు30, అమరావతి వెలుగు నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే మేయర్, కార్పొరేటర్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన శుక్రవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల హాస్టల్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వైసీపీ నాయకులు భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకుడు జగదీష్, మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రజలు గమనించాలని సూచించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంక్షేమ పథకాలను నిలిపివేశారని విమర్శించారు. నగరంలో సామాన్యులు, వ్యాపారులు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. ఇల్లు నిర్మించుకోవాలన్నా వివిధ రూపాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వైసీపీని గెలిపిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంతో పాటు అవినీతి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైసీపీ పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలు గమనించాలని అన్నారు. మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు అన్ని డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ, సీపీఐ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

బుక్కపట్నంలో వైకాపా రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు







బుక్కపట్నం, అక్టోబరు30, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుక్కపట్నం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు. పార్టీ నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్‌షోలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు వీధుల మీదుగా సాగిన రోడ్‌షోలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పుట్టపర్తి అభివృద్ధికి కూటమి అభ్యర్థులను..
భారీ మెజారిటీతో గెలిపించండి

పుట్టపర్తి, అక్టోబరు 30, అమరావతి వెలుగు : పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పట్టణ సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు,







ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నవంబర్ 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ప్రచార ముగింపు ర్యాలీకి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడిందని, అవినీతి, అక్రమాలు, ఆర్థిక విధ్వంసంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు కోరుకున్న ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పుట్టపర్తికి భారీ పరిశ్రమలు: నియోజకవర్గ పారిశ్రామిక అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులను తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రక్షణ, అంతరిక్ష రంగాలకు సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుతో పుట్టపర్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెడబల్లి సమీపంలో 20 ఎకరాల్లో మహాజన్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న జీన్స్ తయారీ పరిశ్రమ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే రూ.51,300 కోట్ల పెట్టుబడితో 31,750 ఎకరాల్లో 6,600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రతిపాదించిన రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 4,500 మందికి, పరోక్షంగా మరో 2,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ కార్యరూపం దాల్చితే స్థానిక యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి, వ్యాపారులకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, పుట్టపర్తి ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. 28 వార్డుల్లో కూటమి విజయమే లక్ష్యం: పట్టణ భవిష్యత్తు, పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నవంబర్ 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 28 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులకు కేటాయించిన సైకిల్, గాజు గ్లాసు, కమలం గుర్తులపై ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. జనసేన పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న బోయ మేకల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి ప్రజలు తనకు, తన కుటుంబానికి అందిస్తున్న ఆదరణ, అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పుట్టపర్తిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఎన్నికల బందోబస్తుపై పోలీసులకు
డీఎస్పీ మాణిక్యరావు దిశానిర్దేశం

అమడుగూరు, అక్టోబరు 30, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని పుట్టపర్తి డీఎస్పీ సి. మాణిక్యరావు సూచించారు. శుక్రవారం అమడుగూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి ఎన్నికల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉన్న



అమడుగూరు మండలంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం, గుట్కా ఇతర మత్తు పదార్థాల రవాణా జరగకుండా నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఎస్ఐ గోపాలకృష్ణకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ చట్టప్రకారం నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని డీఎస్పీ మాణిక్యరావు ఆదేశించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

17వ వార్డులో అంజలి రమేష్ రెడ్డి
విస్తృత ప్రచారం

హిందూపురం, అక్టోబరు 30, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం పట్టణంలోని 17వ వార్డులో టీడీపీ, జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి అంజలి రమేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ నమూనా కరపత్రాలను వార్డులోని ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రచారం సాగించారు. ఎన్డీఏ కూటమి తరఫున చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న పి.ఎస్. మంజునాథ్‌కు సైకిల్ గుర్తుపై, 17వ వార్డు అభ్యర్థి అంజలి రమేష్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎన్నికల సామగ్రి పంపిణీపై...
కలెక్టర్ ఆకస్మిక తనిఖీ







పుట్టపర్తి, అక్టోబరు 30, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సాయంత్రం చిన్నంపల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఈవీఎంలు, వీవీప్యాట్లు, ఇండెలిబుల్ ఇంక్, బ్యాలెట్ బాక్సులు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సామగ్రి పంపిణీ ప్రక్రియ, సిబ్బందికి అందజేస్తున్న ఏర్పాట్లపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సామగ్రిని పంపిణీ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలించే ముందు ప్రిసైడింగ్ అధికారులు, సహాయక సిబ్బంది చెక్‌లిస్ట్ ఆధారంగా ప్రతి వస్తువును క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. అవసరమైన సామగ్రి మొత్తం అందుబాటులో ఉందో లేదో నిర్ధారించుకున్న తర్వాతే పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలని ఆదేశించారు. ఈవీఎంల రవాణా అత్యంత భద్రత నడుమ జరగాలని, రూట్ అధికారులు, రవాణా బృందాలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో నిబంధనల ప్రకారం అవసరమైన ముందస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు, అనిశ్చితికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దార్, ఇతర అధికారులు, ఎన్నికల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పింఛన్లు, తాగునీటి సరఫరాపై కలెక్టర్ ఆరా

సి.కె. పల్లి, అక్టోబరు 30, అమరావతి వెలుగు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం సి.కె.పల్లి మండలంలోని






అమిదాలకుంట, ఓబుళంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో పర్యటించారు. గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమిదాలకుంట గ్రామంలో నిర్వహిస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పింఛన్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధులకు స్వయంగా వృద్ధాప్య పింఛన్లు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్థులను కలిసి నీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకం ద్వారా ఉచితంగా సరఫరా చేస్తున్న నీరు గ్రామంలోని అన్ని ఇళ్లకు చేరుతోందా? లేక కొన్ని వీధులకే పరిమితమవుతోందా? అని అధికారులను ప్రశ్నించారు. నీటి సరఫరా తీరుపై పూర్తి వివరాలు సేకరించి, ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలు, రాయితీలు, ఇతర సహాయంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉలవల విత్తనాల పంపిణీ ప్రక్రియపై సమీక్షించి, ప్రణాళికాబద్ధంగా విత్తనాలు అందించాలని ఆదేశించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో సాగు చేస్తున్న పంటల వివరాలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రధానంగా వేరుశనగ పంట సాగు చేస్తున్నట్లు రైతులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో
గెలిపించాలి

కదిరి రూరల్, అక్టోబరు 30, అమరావతి వెలుగు : మండలంలోని గంగన్నగారిపల్లిలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా డా. బత్తల హరిప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకుడైన ఆయన గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను కలిసి పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి వజ్ర భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేష్ నాయక్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. అభ్యర్థులను గెలిపించి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజయాన్ని కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేష్ నాయక్, పాపిరెడ్డి, వేణు, పెద్దోడు, చంద్ర, సీను, గంగాధర్, నవాజ్, హరి, మాజీ కౌన్సిలర్ ఖతీబ్ షబ్బీర్, కాంట్రాక్టర్ బాబా, యేసు, జాకీర్, కిరణ్‌తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నవంబర్ 1న అన్ని మండల కేంద్రాల్లో
పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

పుట్టపర్తి, అక్టోబరు 30, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోని అర్హులైన సర్వీసు ఓటర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది కోసం నవంబర్ 1న ప్రత్యేక సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో (ఎంపీడీవో కార్యాలయాలు) పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, ఇతర అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరింది. సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులతో పాటు ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) లేదా ఇతర అధికారిక గుర్తింపు పత్రాలను తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేలా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసీ నరసింహులు ఆధ్వర్యంలో
అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

నల్లమాడ, అక్టోబరు 30, అమరావతి వెలుగు : పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం కురుమాల గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసీ నరసింహులు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కురుమాల ఎంపీటీసీ అభ్యర్థి చిన్న బాషా, నల్లమాడ మండల జెడ్పీటీసీ అభ్యర్థి సరోజినీ భాయ్‌లకు మద్దతుగా ఆయన విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇరువురు అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ అభ్యర్థుల విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి చిన్న బాషా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసీ నరసింహులు, చిన్నపరెడ్డి, పద్మనాభిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

పుట్టపర్తి, అక్టోబరు 30, అమరావతి వెలుగు : పుట్టపర్తి రూరల్ మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను, ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఓటర్లకు హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ కవర్లు, డిక్లరేషన్ ఫారాల్లో నమోదు చేయాల్సిన వివరాలపై ఓటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. ఫారాలను పూరించే సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. చిన్న చిన్న పొరపాట్ల కారణంగా ఓట్లు చెల్లకుండా పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లకు సరైన సమాచారం అందించడం ద్వారా వారి సమయం ఆదా కావడంతోపాటు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ తనిఖీలో పుట్టపర్తి రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, ఎంపీడీవో నరేష్ కృష్ణ, పోలింగ్ కేంద్రం పర్యవేక్షకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు 1,500 మంది పోలీసులతో
పటిష్ఠ బందోబస్తు

పుట్టపర్తి, అక్టోబరు 30, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లాలో నవంబర్ 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు పటిష్ఠమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని పుట్టపర్తి, హిందూపురం, కదిరి, పెనుకొండ, మడకశిర, ధర్మవరం మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల బందోబస్తు విధుల కోసం సుమారు 1,500 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టామన్నారు. సివిల్ పోలీసులతో పాటు ఏఆర్, స్పెషల్ పార్టీలు, ఏపీఎస్పీ బలగాలను మోహరించినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక పోలీసు బృందాలు, రూట్ మొబైల్స్, 61 స్ట్రైకింగ్ ఫోర్సులతో నిరంతర గస్తీ నిర్వహించనున్నట్లు వివరించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులను సైతం సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163, పోలీసు చట్టంలోని సెక్షన్ 30తో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. బయటి వ్యక్తుల అక్రమ ప్రవేశాన్ని అరికట్టడంతో పాటు నగదు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం, ఘర్షణలు, అల్లర్లకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల అక్రమాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు ఏవైనా దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు.



జనసేన జడ్పీటీసీ అభ్యర్థి కొమ్మెర రమణమ్మను
అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

తలుపుల, అక్టోబరు 30, అమరావతి వెలుగు : తలుపుల మండల జడ్పీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్న కొమ్మెర రమణమ్మ విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కోరుగుట్టపల్లి, కుర్లి పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు.



కొమ్మెర రమణమ్మను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొమ్మెర రమణమ్మకు ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. అలాగే మండలంలోని ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను సైతం గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలుసుకుంటూ స్థానిక సమస్యలు, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను వివరిస్తూ ప్రచారం సాగించారు. జడ్పీటీసీగా కొమ్మెర రమణమ్మకు అవకాశం కల్పిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నాయకులు పేర్కొన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

ఈవెనింగ్ వాక్‌లో ప్రజలతో...
మమేకమైన మంత్రి సవిత

పెనుకొండ, అక్టోబరు 30, అమరావతి వెలుగు : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈవెనింగ్ వాక్‌కు వచ్చిన బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత





ప్రజలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మైదానంలో సైకిల్ తొక్కుతూ వ్యాయామం చేశారు. అక్కడ వాకింగ్ చేస్తున్న ప్రజలు, యువతను ఆప్యాయంగా పలకరించి వారితో ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిత్యజీవితంలో పనుల ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలన్నారు. ముఖ్యంగా నడక, సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. యువత క్రీడలు, వ్యాయామాలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రజలతో కలిసి సరదాగా మాట్లాడుతూ, వారి మధ్య కలియతిరుగుతూ మంత్రి సవిత గడిపిన సమయం మైదానంలో ప్రత్యేక సందడిని నెలకొల్పింది.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

ధర్మవరం, అక్టోబరు 30, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలకు పాల్పడే రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ హెచ్చరించారు. నవంబరు 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ధర్మవరం పట్టణంలో 300 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని కాలేజ్ సర్కిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు సాగిన ఫ్లాగ్ మార్చ్‌లో ధర్మవరం సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులు, 45 పోలింగ్ లొకేషన్లు, 134 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని వెల్లడించారు. వీటిలో 10 నుంచి 11 పోలింగ్ లొకేషన్లను సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇప్పటికే పలువురిపై బైండోవర్ చర్యలు తీసుకోవడంతో పాటు గత ఎన్నికలకు సంబంధించిన కేసుల్లో ఉన్నవారికి నోటీసులు జారీ చేశామన్నారు. 144 సెక్షన్, సెక్షన్ 30 పోలీసు చట్టం అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించి గొడవలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించినా, ఓటర్లను బెదిరించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో క్రమశిక్షణతో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసిన వెంటనే పోలింగ్ కేంద్రాల పరిసరాల నుంచి వెళ్లిపోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా, మభ్యపెట్టినా, ఓటు వేయకుండా అడ్డుకున్నా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు జగన్నాథ్ రాజు, శ్రీనివాసులు, సీఐలు రెడ్డప్ప, జయ నాయక్, ప్రభాకర్, మహమ్మద్ అలీ, లింగన్న, బొజ్జప్ప, సునీత, ఎస్సైలు, ధర్మవరం పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

అనంతపురం, అక్టోబరు 30, అమరావతి వెలుగు : జిల్లాలో అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం విక్రయాలపై నిషేధం విధించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ. ఆనంద్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతపురం నగరపాలక సంస్థతో పాటు దాని చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో, గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం పురపాలక సంఘాలతో పాటు ఆయా పట్టణాల చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో మద్యం విక్రయాలు నిలిపివేయనున్నారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబరు 1వ తేదీ వరకు మద్యం దుకాణాలు, బార్లు, మిలిటరీ క్యాంటీన్లు, టీడీ-1 లైసెన్సులు, కల్లు దుకాణాలు (టీసీఎస్, టీఎఫ్‌టీ), డిస్టిలరీలు, బ్రూవరీలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబరు 2వ తేదీన రీపోలింగ్ జరిగితే ఆ రోజున కూడా నిషేధం కొనసాగుతుంది. నవంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మద్యం విక్రయాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.



Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576